"హాస్య రచన"

# రామారావు - ప్రేమారావు

సువర్చల ప్రేమకోసం మా రామారావు పడేపాట్లు చూస్తే యెవరైనా "అయ్యో పాపం" అనక మానరు. సువర్చల వాడికి మేనమామ కూతురే. చదువుకోసం రామారావు పట్నంవచ్చి మేనమామ ముకుందరావు గారింట్లో మకాం పెట్టాడు, కాలేజీలో చేరిన మొదట్లో రామారావు నాన్న కొడుక్కి హితబోధచేస్తూ'' వూరికే రోడ్లంట తిరక్క బుద్ధిగా చదువుకో. డబ్బేమయినా కావలిస్తే మావయ్యనడుగు'' అని చెప్పి వెళ్ళాడు చగవటం, మావయ్యను డబ్బడగటం మాట యెలా వున్నా— చలాకీపిల్ల సువర్చల ప్రేమకోసం యిన్నాళ్ళనుంచీ శతవిధాల ప్రయత్నిస్తూనే వున్నాడు. సువర్చల 'బావా' అని పిలుస్తూనే... అతన్ని మైకంలో ముంచెత్తుతూనే అతను కాస్త స్వతంత్రిస్తే చటుక్కున చాటుకు పోతుంది అంటే అతన్ని ఆడిస్తుందన్న మాట! పాపం మా రామ రావేమో, అహర్నిశలూ ఆమెను తన వేపుకెలా తిప్పుకోవాలా?...ఆ చిన్నదాని ప్రేమ పొందటానికేంచెయ్యాలా అని ఆలోచిస్తూ కూర్చుంటాడు

నిజం చెప్పాలంటే రామారావు సువర్చలను గాఢంగా ప్రేమిస్తున్నాడు ఆమె తనను ప్రేమిస్తున్నదో లేదో తెలిసికోటానికి ప్రయత్నిస్తున్నాడు... వాడి ప్రయత్నం సఫలంకావటానికి నేనూ కొద్దో గొప్పో సాయం చేస్తునే వున్నాను సువర్చలకు తనంటే తగని యిష్టమని చెప్తాడు నిజానికి ఆమెను చూస్తే అంతేజనుకోవాలిమరి! వాడితో చాల చనువుగా మెలగుతుంది 'బావా' అంటారేమో! కాదు.. ఆమె హృదయంలో వీడికి స్థానముందని అతికష్టం మీద తెల్సుకున్నాను, కాని వీడేమో యింకా పృథ్యతంగా తనను ప్రేమించేటట్లు చెయ్యాలని తిప్పలు పడతాడు. నానాపైరానా పడతాడు

ఎన్. నాగేశ్వరరావు

వాడలా చెయ్య ప్రయత్నించింది మొదలూ ఆమెకు వాడిమీద 'ప్రేమ' కాస్తా తగ్గుముఖం పట్టసాగింది కారణ మేమంటే వాడుచేసే పనులలా వుంటై వాగిన ప్రేమపాఠాలే. క్లాసుపాఠాలు బట్టీ పట్టేవాడిలా...ఆమెముందు వంద సార్లు వాగుతాడు, దాంతో ఆమెకు విసుగుపుడ్తుంది...యేదో ఒక మాటంటుంది...ఇక వాడు యెకాయెకినివచ్చి నా ప్రాణాలు తీస్తాడు—"సువర్చలకి నామీద ప్రేమ తగ్గినట్లుంది... యేం చెయ్యాలిరా సూర్యం" అంటూ.

వాడి ప్రేమాయణం మూలంగా వాడి చదువు పెద్ద సున్నా కావటమే కాకుండా. నాచదవూ అప్పుడప్పుడూ పాడవుతుంది

వాడుండేది ముకుందరావుగారింట్లోనే అయినా అస్తమానం నా రూంలోనే పడుంటాడు.

ఈ మధ్య ప్రేమారావు అనే ఒక బడుద్ధాయి వీరిద్దరిమధ్యా విలన్‌లా ప్రవేశించాడు. వాడు సువర్చల వేపు బట్టలు ఒలిచినట్లు చూస్తుంటె రామారావుకు ఒంటిమీద తేళ్ళూ జెర్రులూ, ప్రాకినట్టనిపించేది.

ప్రేమారావు యిల్లు, సువర్చలవుండే వీధికి అటుచివర్నే...పోతూ పోతూ ఆమె యింటివేపు చూడకుండా పోయేవాడుకాదు ఆసమయంలో గనక రామారావు అక్కడుంటె వాడిని నమలకుండా మింగుదామన్నంత కోపంగా చూచి పళ్ళు పటపట లాడించేవాడు.

ప్రేమారావు యే సుముహూర్తాన సువర్చలను చూచాడోగాని... వాడి రొట్టె విరిగి కట్టినేతిలో గాకుండా... నూరు నయాపైసలా అవునేతిలోనే పడింది సువర్చల వాడితో నవ్వుతూ మాట్లాడ సాగింది... అది చూచిన రామారావు..." ఒరే దుష్టుడా! నీ ప్రాణం తీసేస్తాను నాసువర్చలతో మాటాడే నీ నాలుకను వేయిఖండాలు చేస్తాను... పుల్లిపాయలా తరుగుతాను అని తగ్గుస్థాయిలో అనేవాడు... వినుగగా అంటే వాడు తంతాడని భయం. వాడసలే దుష్టుడు,

రామారావుహృదయంగాయపడింది సువర్చల ప్రేమారావుతో సరసాలాడుతూ సినిమా కెళ్ళి— పాపం రామారావు దెబ్బమీద కారంజల్లింది ఆ మాట కోర్టులో లేక ముకుందరావు గారితో "సువర్చల నన్నొదిలి పరాయి మాగాడితో సినిమా కెళ్ళింది" అని చెప్పాడు,

ఆయన కస్సుమని లేచాడు ... యింట్లోవుండి తింటున్నదిగాక నిప్పు లాంటిదానిమీద అపవాదు వేస్తావా ? యింకోసారి యిలాంటి మాటన్నావంటే కాళ్లు రెండూ విరగ్గొట్టి మూలపారేస్తాను.' అన్నాడట.

రామారావు యేడుపు ముఖంతో కుర్చీలో కూర్చున్నాడు "నన్నిపుడేం చెయ్యమంటావు సూర్యం ? గ్రద్దలా సువర్చలను వాడు తన్నుకుపోయేట్టున్నాడు"

నేనూ ఆలోచించసాగాను. ఎంత బుర్ర చించుకున్నా యేమీ తట్టడం లేదు. చివరికి వాడే "దొరికిందిదారి" అంటూ కుర్చీలోంచి లేచి క్రింద పడబోయాడు. మరల కూర్చోబెట్టి "యేమిటదీ ?" అనడిగాను.

"చక్కటి ఐడియా. ఆ ప్రేమిగాడికి ఆకాశ రామన్న వుత్తరం రాద్దాం"

"ఏమని?"

"సువర్చల నాది. నువ్వెక్కడ ? ఆమె యెక్కడ ?? నీది పోడాబుడ్డి మొహం!... ఆమెది చంద్రబింబం!!... పోడాబుడ్డికీ – చంద్రబింబానికీ పొత్తేమిటి? ప్రేమేమిటి?? ఛీ... వెధవా... యిలా రాద్దాం'

"ఏడ్చినట్టుంది" అన్నాను.

"పోనీ యిలా రాద్దామా?... నేనెవ్వరినో తెలుసా? నీ పాలిటి యముణ్ణి అనాకారివైనా నీవు అప్సరసలాంటి సువర్చలను ప్రేమిస్తావా? ప్రాణం తీస్తాను, ఇదే మొదటిసారి! ఆఖరిసారి గూడా! చెప్తున్నా విను మర్యాదగా ఆమెను వదిలేయ్, లేదా? నీ తలకాయ టెంకాయలా రెండు చెక్కలౌతుంది నేను అన్నమాట నిలబెట్టుకుంటాను యీ వుత్తరం చూసి నువ్వు మారక పోయావా?... నీ ప్రాణం నీది కాదు. జాగ్రత్త!" యిలా రాస్తే వాకు తారెత్తి పారిపోతాడు. అప్పుడు సువర్చల నాదే! యేమంటావురా సూర్యం" అన్నాడు రామారావు.

"అలా జరగటం కల్ల. వాడసలే దేవాంతకుడు. యీ వుత్తరం వ్రాసింది నువ్వేనని యిట్టే పసిగడతాడు అప్పుడు వాడి తలకాయ మాటెలాగున్నా... నీ కళ్ళు తిరిగి ఒళ్ళు స్వాధీనం తప్పేటట్టు కొడతాడు" అన్నాను.

ఆలోచనలతో యెంత కాలం వృథా చేసినా యేదారీ కనబడలేదు. యిద్దరం కాఫీ త్రాగటానికి బైలుదేరాము... దారిలో వాడొక కత్తికొన్నాడు నేనాశ్చర్యపోయాను ఎందుకని అడిగితే 'పనుంది' అన్నాడు... చీకటిపడేదాకా అటూయిటూ తిరిగి యిద్దరం విడిపోయాము

మర్నాడుదయాన్నే రామారావు ప్రత్యక్షమయ్యాడు కుంటుతున్నాడు. కాలుకో కట్టుంది.

"ఏమిట్రా ఆకట్టు ? ఏం జరిగింది", అనడిగాను. వాడు సమాధానం చెప్పలేదు.

"నిన్న సాయంకాలం కొన్న కత్తితో కాలుగానీ కోసుకున్నావా ? యేమిటి? అరెరె ! పిచ్చిసద్దమ్మా సువర్చల వాడితో మాట్లాడుతుంటే నువు కాలుకోసుకుని కుంటుతున్నావా?..." అన్నాను

రామారావు కుంటుతూ వచ్చి కుర్చీలో కూర్చుని పెద్దగా నిట్టూర్చాడు. కాస్సేపాగి "కత్తితో కాలూ కోసుకోలేదు. కంఠమూ కోసుకోలేదు.. నీతో చెప్పక ఒకపని చేసినందుకు ఫలితం..."

"ఏంచేశావురా?''

"నిన్న కత్తి కొన్నదెందుకనుకున్నావ్? ఆ ప్రేమిగాణ్ణి అర్ధరాత్రి చీకట్లో వెళ్ళి కత్తిచూపించి దడిపించాలనుకున్నాను... రాత్రి వాడింటికెళ్ళి గోడదూకి వాడి పడగ్గదిలోకెళ్ళి కత్తి గుండె కానించి "ఒరేయ్‌దుర్మార్గుడా!" అని పిలిస్తే గబుక్కునలేచి కత్తిచూచి 'కెవ్' మన్నాడు, నేను ముసుగేసుకోవటంవల్ల గుర్తించలేదు... "ఒరే సువర్చలను వదిలేస్తావా లేదా?'' అన్నాను గొంతుమార్చి నన్ను చూచి ఘుమఘుమకున్నాడేమో "అలాగే... ముందునన్నొదులు" అనేసరికి నేను దూరంగా వెళ్ళాను వాడు 'టైగర్' అని పిలిచేడు. అంతవరకు అడ్రస్ తెలియని ఓపెద్దకుక్క వచ్చింది. దాన్ని నామీదకువుసిగొల్పాడు... నేను పరుగు లంకించుకున్నాను. గోడ దూకినపుడు నాకాలు రాతికితగిలి గాయమయింది ,, వెధవగాడిద! కనీసం "కుక్కలున్నాయి జాగ్రత్త'' అనే బోర్డయినా తగిలించలేదు వెధవాయ్‌గాడు,'' అనిచెప్పాడు.

నాకు నవ్వాలో యేడవాలో తెలియలేదు. వాడుచేసిన అర్థంలేని పనికి నవ్వువస్తోంది. వాడి దీనస్థితికి యేడుపువస్తోంది...

అలా భంగపడ్డ రామారావు నా రూంలో పడుకుని తెగ ఆలోచించసాగాడు,

''ఒరేయ్ రామూగా ! నువ్వు పాడైపోతున్నావు. ఆ సువర్చలకోసం చదువు నాశనంచేసుకుని చెడిపోతున్నావురా" అని హెచ్చరించాను,

"ఒక్క చెడిపోవటమేమిటి? సువర్చల నాకు దక్కాలిగానీ, నడిసముద్రంలో దూకమన్నా దూకుతాను" అన్నాడు.

ఇక్కడ నా రూంలో వీడు ప్లాను' లకోసం గంటకు నాలుగుసార్లు కాఫీ తాగి, ప్రాకులాడుతూనే వున్నాడు. అక్కడ సువర్చల ప్రేమారావుతో ప్రేమాయణం సాగిస్తూనే వుంది.

కుర్చీలో కూర్చున్న రామారావు ఒక్క వుదుటున కుర్చీలోంచి దూకి –

( తరువాయి 20వ పుటలో )

[ 5వ పుట నుండి ]

తుపాకిగుండులా దూసుకుపోయాడు. వాడెందుకలా పరుగెట్టాడో నాకు అర్థం కాలేదు... పోనీ కాళ్ళీడ్చుకుంటూ మళ్ళీ రాకపోతాడా అనుకున్నాను

అనుకున్నట్టుగానే మర్నాడు వాడు రానేవచ్చాడు వాడి ముఖాన్ని ప్రేత కళ ఆవరించివుంది. క్రొత్త మార్పు కనబడింది వాడిలో... ఏమిటంటే

డు మీసాలు తీశేశాడు... అంతకు మించిన మరోవిచిత్రం! యీసారి యెడమచేతి వేలికి కట్టుకట్టాడు మళ్ళీ వాడేదో 'ఎడ్వెంచర్' చేశాడను కున్నాను.

"ఏరా నాయనా? ఈసారి యే కుక్కయినా కొరుక్కు తిన్నదా నీ వేలుని?" అడిగాను

వాడు 'వుస్సు' రంటూ కుర్చీలో కూలబడి "ఒరేయ్! సూర్యం ఆ ప్రేమి గాడు యెన్నిచేసినా ఝడుసుకోటం లేదురా... అట్టేచూస్తుంటే సువర్చల నాకు దక్కేట్టు లేదు..." అంటూ దాదాపు యేడ్చేశాడు... వాడ్ని ఓదార్చేసరికి నాతల ప్రాణం తోక కొచ్చింది... యేడుపుమాని... కాస్త వూపిరి పీల్చుకున్నతర్వాత "యేరా? మరల యే కుక్కతోనైనా కుస్తీ పట్టావా?" అనడిగాను.

"నీకు నవ్వులాటగా వుందేమిట్రా? అసలు విషయం యిదీ నాకు వాడిని భయపెట్టటానికి బ్రహ్మాండమైన అయిడియా తట్టింది. నిజంగా మంచి ఆలోచనలు మావాడి బుర్రలోకి రావనే చెప్పాలి... హిందీ సినిమాల్లో దుష్ట పాత్రఅంటే విలన్‌పాత్రధరించి హీరోని కత్తిచూపించి బెదరగొట్టి - వాడ తెత్తించే విలన్' గారిని అనుకరించా లనుకున్నాడు. ముఖం భీకరంగా వుండ టానికిగానూ, అసలు మీసాలు తీసేసి రౌడీమీసాలు అతికించుకున్నాడు... విలన్ ఫోజు రావటానికిగాను. నాట కాలవాళ్ళకి వేషాలువేసే మేకప్ మాధవ్‌తో కనుబొమలు దిద్దించు కున్నాడు నుదుట ఓకాయా, బుగ్గమీద ఓ గీటూకూడ పెట్టించుకున్నాడు... ఎంతచేసినా ఆ 'విలన్' ఫోజు వీడి కెక్కడొస్తుంది?... వీడివేషం చూసి ఆ ప్రేమారావు పారిపోక పోయినా, మూడోరకం రౌడీలాతయారయ్యాడు యికపోతే విలన్‌లు హీరోమీదవున్న కోపాన్ని చేతిలోవున్న ఒక కాగితాన్ని నలిపో...లేక ఒక అగ్గిపుల్లగీసి 'ఫుఫ్' అని వూది ఆర్పో...యింకా అలాటి వేవోచేసి ప్రవర్తిస్తారు...రామారావు తీవ్రంగా ఆలోచించి ఓనిశ్చయాని కొచ్చాడు.

నిన్నరాత్రి సువర్చల ప్రేమారావుని కారణం లేకుండానే కాఫీకి పిల్చింది... ఆమె యాపిల్‌కాయలు కొనుక్కు రావటం చూశాడు.

వెంటనే ఓ ఆలోచన మెరిసింది అదీ అన్ని సినిమాల్లోను చూపించేదే. తనదగ్గర కత్తి యెలాగువుంది...తనూ వారిదగ్గర చేరతాడు తప్పకుండా అప్పుడు ఆ ప్రేమారావు వంక ఓసారి భయంకరంగా చూచి, వాడు చూస్తుండగా ఒక యాపిల్ కాయను తనకత్తితో 'కస్' మని రెండుముక్కలు చేస్తే... "తన్నిగూడా అలా మధ్యకు కోసేస్తాడేమో"నని టారుకుని ప్రేమారావు పత్తాలేకుండా పారిపోతాడని వాడి వూహ...ఆ విలన్ నూతనమార్గ దర్శకునిగా వినియోగించుకొని... తన "ప్లాను"ను ఆచరణలోపెట్టాడు ... ప్రేమారావు వంక అతిభీ రంగా చూశాడు రామారావు... యేమీలేక పోయినా వాడిముఖంలో భయం ప్రస్ఫుట మౌతున్నదనుకున్నాడు రామారావు...

అంతమటుకు సవ్యంగానే జరిగింది, ఇక మిగిలింది యాపిల్‌నుకోసి, ప్రేమా రావును తారెత్తించటం... రామా రావు చూస్తుండగా జేబులోంచి కత్తి తీసి, లైటువెలుగులో రెండుసార్లు తళ తళ లాడించి, యాపిల్‌కాయ మీద పెట్టాడు. యిక కోయటమే తరువాయి కొయ్యటానికి సమకట్టి కత్తి గట్టిగా నొక్కాడు.

సువర్చల కిణ్ణి గుర్తించి "బావా" అని పిలిచింది ఎన్నో రోజుల పిదప అప్యాయంగా పిల్చిన ప్రియురాలి పిలుపువిని వీడు మూడు వేల, మూడువందల ముప్పై మూడు మెలికలు తిరిగి పోయాడు కత్తి దేన్నికోసిందో తెలిసుకోలేకపోయాడు పాపం! కత్తి మాంచి పదునులో వుందేమో మెత్తగా వేలును కోసేసింది. కానేపటికి చుర్‌మని మంట పెట్టేసరికి చెయ్యి చూచుకుని కుక్కిన పేనులా బైటపడ్డాడు.

అంతాచెప్పి "సూర్యం? నీసలహా తీసుకోక నేను చేసిన ప్రయత్నాలన్ని విఫలమైపోయినైరా". అని ముఖం వేళ్ళాడేశాడు.

వాడుచేసిన తెలివితక్కువ పనులకు నాకు ఒళ్ళు మండుకొచ్చింది బుర్ర లేనివెధవా! బుర్రలేని పనులూనూ!!

"నాకోరిక తీరటానికి యేదో ఒహాటి చెయ్యరా" అన్నాడు

"ఏంచెయ్యను? పోని ప్రేమకోసం వేలుకోసుకున్న వీరుడు అని పత్రికలో నీఫొటో వేయించమంటావా!" అన్నాను విసుగ్గా

రోజులుగడుస్తున్నకొద్దీ సువర్చల రామారావును అవతలికి దూరంగా విసిరేసి ప్రేమారావును దగ్గరకు తీసుకుంటోంది.

[ తరువాయి 23వ పేజీలో ]

[ 20వ పుట తరువాయి ]

ముకుందరావు ఒకనాడు పిడుగు లాటి వార్త రామారావు చెవిన వేశాడు. సువర్చలను ప్రేమారావు కిచ్చి పెళ్ళిచేస్తాడట!

ప్రేమారావు మంచి వాడు కాదనీ, ఒక్కి తిరుగుబోతనీ, దుర్మార్గుడనీ, యెన్నో విధాల మావయ్యకి చెప్పిచూశాడుగానీ ఆయన ఒరేయ్ ప్రేమారావు రత్నంలాటి వాడు...నువ్వుసన్యాసివి అన్నాడు.

"మామా! నీకూతురి కోసమే సన్యాసి నయ్యాను. రత్నంలాటి నన్ను రాయి అనుకొని పారేస్తున్నావు. సువర్చల సుందరి ప్రేమించింది...యేంజూసీ?...అందమా? చందమా?? నా హృదయాన్ని ముక్కలుచేసింది సువర్చల!...దాని కోసం కుక్క-తోతరిమించుకున్నాను బంగారంలాటి మీసాలు తీసేశాను. చివరికి వేలు కోసుకున్నాను. నేను చెయ్యానిదంటూం లేదు .. అయ్యో! పవిత్ర ప్రేమికులకీ లోకంలోస్థానం లేదు...యిది నిజం!!..." అనుకుని గడ్డంపెంచి, మాసిన బట్టల్తో భగ్న ప్రేమికుడై బజార్లంట తిరుగుతున్నాడని చెప్పటానికి నేను విపరీతంగా విచారిస్తున్నాను. ★

## ప్రకటన

మహారాజశ్రీ కాకినాడ ప్రి॥ డి॥ మునసబు కోర్టులో

O S. 517/66

E. P. 523/69

Between.

మెత్తిపాటి అప్పారావు ... వాది

And

కోసు అమ్మన్న వగైరా సా॥ కాకినాడ గాంధీనగరం ... ప్రతివాద్లు

యీ దిగువ షెడ్యూలు దాఖలా ప్రతివాద్లు తాల్కూ ఆస్తి వాదికి రావలసిన డిక్రీబాకీకి గాను ది 31-3-70 ఉదయం 10 గంటలు లగాయతు పై కోర్టువారి ఎదుట వేలం వేయబడును, గాన వచ్చి పాడుకోవచ్చును. కావలసిన సంజాయిషీ వాదితరపు అడ్వకేటుగారి ఆఫీసులో దొరకును.

షెడ్యూలు

తూర్పు గోదావరిజిల్లా కాకినాడ సబురి॥లో చేరిన కాకినాడ మున్సిపాల్టి సూర్యారావుపేట శి॥ గాంధీనగరం యెలివెన్ పేటలోని వార్డు నెం 2 డోరు నం 13-1-8 అసిస్టెంటు నం 1120 House site Mongalore tiled House కు హద్దులు తూ॥ దార కొండ వీరాస్వామి స్థలం యిల్లు 105 ఫీట్లు 31.85 మీ॥ ప॥ బోను చిన పైడయ్య యిల్లు స్థలం 105 ఫీట్లు 31.85 మీ ద॥ మునిసిపల్ రోడ్డు about 45 feet 13.65 మీ. ఉ॥ Self creak about 45 feet 13 65 మీ. సదరు హద్దులుమధ్య ఉన్నమెన నివేశన స్థలం అందులోని house and Mongalore tiled house తలుపులు ద్వారబంధంలు పైకప్పు నానా ఫలవృక్షములుసహా

వాది కిమ్మత్తు రు 5000/-

అమినా కిమ్మత్తు 5500/-

(Sd) మండలీక సత్యనారాయణ

వాది తరపు అడ్వకేటు

## ప్రకటన

కొవ్వూరు డి॥ మునసబు కోర్టులో

O. S. 163/69

E. P. 474/69

అళ్ళ శ్రీరాములు ... వాది

పాండ్రాకుల అయ్యన్న వగయిరా ... ప్రతివాద్లు

యీ నెంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తము ప్రతివాదులు తాల్కూ యీదిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తి సదరు కోర్టువారియెదుట ది 7-4-70న వుదయం 11 లు లగాయిత్తు వేలం వేయబడును గనుక పాడుకోదలచిన వారు పాడుకొనవలెను

షెడ్యూలు

ప॥ గోదావరిజిల్లా కొవ్వూరు తా॥ కొవ్వూరు సబురి॥లో చేరిన చాగల్లు గ్రామము తాల్కూ పాటినివేశిన స్థలంకు హద్దుకు.

తూర్పు : రాజవీధి

పడమర ; కొడవటి అచ్చమ్మ స్థలం

దక్షిణం : రాజవీధి

ఉత్తరం , కొడవటి అచ్చమ్మ స్థలరి

యీ హద్దులు మధ్య సుమారు 60¼ చ గ.లు చ సె మీ. 6-70 చ మీ. స్థలము యుండలి అ నెంబర్ ఓటు నెం. 430 రు గల తాటియాకుల యిల్లు, తలుపులు ద్వారబంధములు పైకప్పు సహా.

గంధం నాగేశ్వరరావు

వాది అడ్వకేటు


## ధాతుపుష్టి

కల్గించి, శీఘ్రస్కలనం, మూత్రం లోను నిద్రలోను వీర్యంపోవుటఆపి మంచి ఆనందం కలిగించుటకు మకరధ్వజం కలిసినమాత్రిలు -పాలతో సేవించే రాజౌషధము పథ్యంలేదు

10 రోజులక్కు రూ. 12/లు.

పైకం పంపాలి.

డాక్టర్ రత్నంసన్స్

(ESTD 1904)

మలకపేట బిల్డింగ్సు,

అజంపూరా మార్కెట్ వద్ద,

హైదరాబాద్-36 ఆంధ్రప్రదేశ్